మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA


## 29న రాష్ట్రానికి నైరుతి రాక!

నాలుగు రోజుల్లో కేరళను తాకనున్నరుతుపవనాలు

ద్రోణి ప్రభావంతో 4 రోజులు పలు జిల్లాల్లో వానలు

› 2

## రైల్వే సేవలకు ఒకే యాప్!

'స్వరైల్' సూపర్‌యాప్‌ను అందుబాటులోకి తెచ్చిన ఐఆర్‌సీటీసీ

టికెట్, ట్రాకింగ్, ఫుడ్ ఆర్డర్ సేవలన్నీ ఇకపై ఒకే దగ్గర › 2


మంగళవారం TUESDAY 20.5.2025 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4 Pages: 12+4 | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 345 ‖ వెల (Price) రూ.6.50


సప్తమి

మంగళవారం, సూర్యోదయం: 5-43, సూర్యాస్తమయం: 6-43. శ్రీ విశ్వావసు నామ సంవత్సరం ఉత్తరాయణం వసంత రుతువు వైశాఖ మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి ఉదయం 5-51, తదుపరి అష్టమి తెల్లవారుజామున 4-53 వరకు. నక్షత్రం: ధనిష్ఠ రాత్రి 7-33 వరకు. వర్జ్యం: రాత్రి 2-34 నుంచి తెల్లవారుజామున 4-06 వరకు. రాహుకాలం: పగలు 3-27 నుంచి సాయంత్రం 5-04 వరకు. దుర్ముహూర్తం: ఉదయం 8-19 నుంచి ఉదయం 9-11 వరకు, పునర్ దుర్ముహూర్తం: రాత్రి 11-06 నుంచి రాత్రి 11-50 వరకు. అమృతకాలం: ఉదయం 9-07 నుంచి ఉదయం 10-43 వరకు.


PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline


# తప్పుడు కేసులు పెడితే తిప్పలే!

## కట్టుతప్పిన పోలీసులపై బీఆర్ఎస్ ఉల్టా కేసులు

రాజకీయ ఒత్తిళ్లతో బీఆర్ఎస్ శ్రేణులపై పోలీసుల తప్పుడు కేసులు, వేధింపులు

ఏడేండ్లలోపు శిక్ష పడే కేసుల్లోనూ కొందరి అత్యుత్సాహం.. అక్రమంగా అరెస్టులు!

కోర్టు తీర్పుల్ని ఉల్లంఘిస్తూ ఇష్టారాజ్యం.. టార్గెట్ చేసి తప్పుడు సెక్షన్ల బనాయింపు

కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ లీగల్‌సెల్.. ఐవో మొదలు డీజీపీ వరకు నోటీసులు

రాజకీయ దురుద్దేశంతో అక్రమ కేసులు పెడుతున్న పోలీసులపై న్యాయపోరాటం

సామాన్యుడికైనా, ఖాకీలకైనా ఒకే చట్టం.. అనేక సందర్భాల్లో న్యాయస్థానాల తీర్పు

సామాన్యులకే కాదు, చట్టాన్ని అమలు చేసే పోలీసులకైనా.. చివరకు చట్టాన్ని చేసే ప్రజాప్రతినిధులకైనా.. ఒకే చట్టం! అయితే, రాజకీయ చదరంగంలో పావులుగా మారిన కొందరు పోలీసు అధికారులు ఈ వాస్తవాన్ని మరిచిపోతున్నారు. రాజకీయ ఎజెండాను తమ భుజాన వేసుకుంటున్నారు. సర్కారు పెద్దల అనధికారిక ఆదేశాలను అమలు చేస్తూ అక్రమ కేసులు బనాయిస్తున్నారు. ఏడాదిన్నరగా తెలంగాణలో ఎన్నో కేసులు! మరెన్నో వేధింపులు!! ఏడేండ్లలోపు శిక్ష పడే కేసుల్లో అరెస్టులు వద్దంటూ సాక్షాత్తూ సుప్రీంకోర్టు, హైకోర్టులు తీర్పులు వెలువరించినా.. దానిపై డీజీపీ సర్క్యులర్ ఉన్నా.. కొందరు పోలీసులు అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారు. సర్కారు పెద్దల ప్రాపకం కోసం బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల్ని అక్రమంగా నిర్బంధించి, వేధింపులకు గురిచేస్తున్నారు. పౌరుల ప్రాథమికహక్కుగా ఉన్న భావప్రకటన స్వేచ్ఛను కాలరాస్తూ మహిళా జర్నలిస్టులనూ వేధిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొందరు పోలీసుల దమనకాండపై బీఆర్ఎస్ లీగల్ సెల్ జంగ్ సైరన్ మోగించింది. దారితప్పిన పోలీసులను కోర్టుకీడుస్తున్నది.

*(రంగనాథ్ మిద్దెల)*

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి/సిటీబ్యూరో, మే 19 (నమస్తే తెలంగాణ): తప్పుడు కేసులు బనాయిస్తున్న పోలీసులపై బీఆర్ఎస్ న్యాయపోరాటం మొదలుపెట్టింది. వివిధ సందర్భాల్లో పోలీసులకు న్యాయస్థానాలు మొట్టికాయలు వేసిన తీర్పులను అస్త్రాలుగా మలుచుకొంటున్నది. బీఆర్ఎస్ శ్రేణులను వేధింపులకు గురిచేస్తున్న పోలీసులపై రివర్స్ కేసులు పెడుతున్నది. ఈ మేరకు విచారణాధికారి నుంచి డీజీపీ వరకు వివిధ హోదాల్లోని పోలీస్ అధికారులకు లీగల్‌సెల్ నోటీసులు ఇస్తున్నది. ఇప్పటికే 30 కేసుల్లో నోటీసులు జారీచేసిన లీగల్ సెల్.. మరిన్ని కేసుల్లోనూ ఈ అస్త్రాన్ని సిద్ధం చేస్తున్నది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలపై దాడులు మొదలయ్యాయి. ప్రభుత్వ పెద్దలు, అధికార పార్టీ నేతలను ప్రసన్నం చేసుకునేందుకు తప్పుడు సెక్షన్లతో అక్రమ కేసులను బనాయిస్తున్నారు. ముఖ్యంగా › 2వ పేజీలో

## జాన్సన్‌నాయక్‌పై కేసు!

2023లో బీఆర్ఎస్ నేతను అడ్డుకుని కాంగ్రెస్ దౌర్జన్యం

జాన్సన్‌కే ఉల్టా నోటీసులు జారీ చేసిన ఉట్నూర్ పోలీసులు › 2

హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్‌హౌస్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో 17మందిని కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి మహమూద్‌అలీ

# అందాల పోటీలేనా? ఆర్తనాదాలు పట్టవా?

నీళ్లులేని ఫైర్‌బ్రిగేడ్లు, ఆక్సిజన్ లేని అంబులెన్సులా?

ఇంత నిర్లక్ష్యమైతే ప్రజలకు నిత్యం ప్రమాదమే!

సకాలంలో సాయమందితే ప్రాణనష్టం తగ్గి ఉండేది

ఇకనైనా మేల్కొని మరో ప్రాణం పోకుండా చూడాలి

ఘటనా స్థలానికి సీఎం వచ్చి ఉంటే బాగుండేది

బాధితుల ఆర్తనాదాలు వింటే గుండె చెరువవుతోంది

వారిపట్ల ప్రభుత్వం మానవత్వంతో స్పందించాలి

బాధిత కుటుంబాలకు 25 లక్షల పరిహారమివ్వాలి

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

గుల్జార్‌హౌస్ బాధిత కుటుంబాలకు పరామర్శ › 3

అగ్నిప్రమాద స్థలాన్ని పరిశీలించిన బీఆర్ఎస్ నేతలు



గుల్జార్‌హౌస్ ప్రమాదం హైదరాబాద్ చరిత్రలోనే అతిపెద్ద దుర్ఘటన. బాధితులు తమ బాధను చెప్తూ.. 'రెండున్నరేండ్ల చిన్నారిని అక్కడ సమాధి చేసి వచ్చినం.. ఇంతకంటే మా జీవితంలో దౌర్భాగ్యం ఇంకొకటి ఉంటదా? మేము బతికి లాభమేంది' అని కన్నీళ్లు పెట్టుకుంటున్నరు. ఫైరింజన్‌లో నీళ్లు, అంబులెన్స్‌లో ఆక్సిజన్ ఉంటే ప్రాణనష్టం తగ్గి ఉండేదంటున్నరు. రాష్ట్ర ప్రభుత్వం అందాల పోటీల మీద పెట్టిన శ్రద్ధ.. రాష్ట్రంలో మౌలిక వసతుల కల్పన, పౌరసేవల నిర్వహణపై పెడితే బాగుంటది.

-కేటీఆర్

## రాలిన మట్టిపూలు 501

### 529 రోజుల కాంగ్రెస్ పాలనలో అన్నదాతల మరణమృదంగం

సగటున రోజుకో రైతు బలవన్మరణం!

సోమవారం మరో ఇద్దరి ఆత్మహత్య

దిగుబడి లేక.. ధర రాక పత్తి రైతు సూసైడ్

రింగ్‌రోడ్డులో భూమి పోతున్నదని మరొకరు!

ఆదిలాబాద్, సిద్దిపేట జిల్లాల్లో విషాదం



యాదృచ్ఛికమో, విషాదమో తెలియదుకానీ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 529 రోజుల్లో 501 మంది అన్నదాతలు బలవన్మరణానికి పాల్పడ్డారు. అంటే సగటున రోజుకో రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. పదేండ్లలో సాగు అద్భుతాలతో దేశాన్నే ఆశ్చర్యపరిచిన రాష్ట్రంలో ఏడాదిన్నరగా నిరాశామయ వాతావరణం నెలకొన్నది. పంటలు ఎండిపోవడం, ప్రాజెక్టుల పడావు, పథకాల నిలిపివేత, రైతు బలవన్మరణాలు, ధర లేక దగాపడిన అన్నదాతల ఆందోళనలు.. ఇప్పుడు తెలంగాణలో ఎటుచూసినా ఇవే వికల దృశ్యాలు! › 5

## యాసంగి ముగిసినా రైతుకు దక్కని భరోసా!

రూ.4,120 కోట్ల పెట్టుబడి సాయం బాకీ › 2

సోమవారం హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ఎంప్లాయీస్ కోఆర్డినేషన్ కమిటీ నేతలు శ్రీనివాస్‌గౌడ్, స్వామిగౌడ్, పాతూరి సుధాకర్‌రెడ్డి, దేవీప్రసాద్, విఠల్, ఎంఏ హమీద్, లక్ష్మణ్, శ్యామ్‌రావు, బాలమల్లు, హసన్, రంగరాజు, ఆదినారాయణరెడ్డి తదితరులు

# ఉద్యోగులను అవమానిస్తరా?

## ప్రభుత్వ సొమ్ము దోచుకుంటున్నట్టు చిత్రీకరించడం దుర్మార్గం: టీఈసీసీ

- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఖరి సిగ్గుచేటు
- రిటైర్డ్ ఉద్యోగులకు బెనిఫిట్స్ అందించాలి
- దాచుకున్న డబ్బులనూ ప్రభుత్వం ఇవ్వట్లేదు
- జూన్ 2లోగా స్పందించకపోతే పోరాటమే
- తెలంగాణ ఉద్యోగుల సమన్వయ కమిటీ

హైదరాబాద్ సిటీబ్యూరో, మే 19 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ సొమ్మును ఉద్యోగులు దోచుకుంటున్నట్టుగా సీఎం రేవంత్‌రెడ్డి అవమానించడం సిగ్గుచేటని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఉద్యోగులు నెలనెలా దాచుకున్న డబ్బును రిటైర్ అయిన తర్వాత వారికి తిరిగి ఇవ్వకుండా, వాళ్లను దొంగల్లా ప్రజల్లో ముద్రవేసేలా కుట్రపూరితంగా మాట్లాడటం సరికాదని హితవు పలికారు. బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో శాసనమండలి మాజీ చైర్మన్ స్వామిగౌడ్, టీజీపీఎస్సీ మాజీ సభ్యుడు విఠల్‌తో కలిసి శ్రీనివాస్‌గౌడ్ సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. తాము తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా.. జీతాలు › 2వ పేజీలో

# ఇంటి జాగ ఇవ్వలేం!

చేతులెత్తేసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

దళిత, గిరిజనులకు స్థలాలపై నాడు హామీ

చేవెళ్ల డిక్లరేషన్‌లోనూ ప్రకటించిన కాంగ్రెస్

నేడు సర్కారు దగ్గర భూమే లేదని వెల్లడి

సొంతంగా కొనుక్కోవాలంటూ ఉచితసలహా

మాచారం సభలో హద్దు దాటిన అబద్ధాలు

60 వేల ఉద్యోగాలు ఇచ్చామన్న రేవంత్

సీఎం పర్యటనలో చెంచు ప్రతినిధుల అరెస్ట్ › 6

మాచారంలో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ కాళ్లు మొక్కుతున్న ట్రైబల్ వెల్ఫేర్ కమిషనర్ శరత్

## కాంగ్రెస్ రాజకీయానికి మేడిగడ్డ బలి!

ఎన్‌డీఎస్‌ఏ నివేదికకు ముడిపెట్టినప్రభుత్వం

రిపోర్టు వచ్చాకే పునరుద్ధరణ అంటూ పడావు

నివేదిక వచ్చి 20 రోజులు గడిచినా పట్టని వైనం

విచారణలు, కమిషన్లకే ప్రభుత్వం పరిమితం

ఈసారీ నీళ్లు ఇవ్వరా అని రైతుల్లో ఆందోళన › 10

తాజాగా కాళేశ్వరం కమిషన్ గడువు పొడగింపు

## మిమ్మల్ని చూసి యావద్దేశం సిగ్గుపడుతున్నది!

మీ క్షమాపణ మొసలి కన్నీరులా కనపడ్తున్నది

కర్నల్ సోఫియాపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రిపై సుప్రీం ఆగ్రహం

దర్యాప్తునకు సిట్ ఏర్పాటు చేయాలని ఆదేశం › 7

## గృహహింస కేసులను హైకోర్టు రద్దు చేయొచ్చు

సుప్రీంకోర్టు కీలక తీర్పు › 7